
చిన్నగెడ్డలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి తరలి వచ్చిన రోగులు


వై.రామవరంలో మట్లాడుతున్న ఎంపీపీ ఆనందరావు

ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం

- జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష ఆదరణ
- గ్రామాల్లో వైద్య శిబిరాలు
- తరలివస్తున్న గిరిజనులు


కిమ్ముర్రులో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు మద్దాల వీర్రాజు


కరకగూడెంలో మందులు అందజేస్తున్న ఎంపీపీ రంగమ్మ తదితరులు

కొయ్యూరు: జగనన్న ఆరోగ్య సురక్ష గిరిజన బిడ్డలకు పూర్తిగా రక్షణ కల్పిస్తోందని ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు అన్నారు.దీని మూలంగా వేలాది మందికి మేలు జరుగుతుందన్నారు. మండలంలోని కొమ్మిక గ్రామంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి వేలాది మంది గిరిజనులు తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేసిందన్నారు. గిరిజనుల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రజల చెంతకే వైద్య సేవలందిస్తోందన్నారు. వైద్యశిబిరాలకు విశాఖతో పాలు పలు ప్రాంతాల నుంచి వైద్య నిపుణులు వచ్చి సేవలందించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ వైద్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. సర్పంచ్ సెగ్గే సూరిబాబు, ఎంపీటీసీ సభ్యులు అర్జమ్మ, బి.అప్పారావు, మల్లేశ్వరి, వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, మండల పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు, సచివాలయ మండల కన్వీనర్ బి.సుధాకర్, జిల్లా పార్టీ కార్యదర్శి జి.సత్యనారాయణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఆర్.మునిలినాయుడు, మహిళా అధ్యక్షురాలు సావిత్రి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు డి.బాబ్జీ, కార్యవర్గ సభ్యులు సూరిబాబు, రాజుబాబు, సన్యాసిరావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని జీనబాడు పంచాయతీ కేంద్రంలోని జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలోని వైద్యాధికారి వెంకటేష్ 288 మందికి వైద్యసేవలను అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ శెట్టి నీలవేణి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మారుమూల గ్రామాల్లో విజయవంతంగా జరుగుతుందన్నారు. సర్పంచ్‌లు మాధవి, గణేష్, మాజీ ఎంపీటీసీ రాంబాబు, కార్యదర్శి ఉమాదేవి, ఎంపీహెచ్‌ఈవో గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలో గల వనుగుమ్మ పంచాయతీ సంగడ గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 112 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యభద్రత పాటించాలన్నారు. వైస్‌ఎంపీపీ భాగ్యవతి, సర్పంచ్‌లు మిల్కి, భాగ్యవతి, ఎంపీటీసీ కమల, నేతలు జయదేవ్, సాధురాం, వైద్య సిబ్బంది, సచివాలయ, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలోని చిన్నగెడ్డలో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ కోరాబు అనూషా దేవి మాట్లాడుతూ పేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐసీడీఎస్ అధికారులు ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన ఆకట్టుకుంది. ఎంపీడీవో ఆశాజ్యోతి, సీడీపీవో రమణి, సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీటీసీలు దార, జయలక్ష్మి, కో–ఆప్షన్ సభ్యుడు నాజర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: కిమ్మూరులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 412 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీటీసీ సభ్యుడు మద్దాల వీర్రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల చెంతకే మెరుగైన వైద్యం అందిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీడీఓ రంగారావు, వైద్యాధికారి భాస్కర్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

కూనవరం: మండలంలోని కరక గూడెం సచివాలయంలో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 218 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ పాయం రంగమ్మ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్‌లు శిబిరానికి విచ్చేసి మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం అని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఐసీడీస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. సర్పంచ్ నూపా వెంకన్నబాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు కరకలక్ష్మి, వైద్యులు సునీల్ కుమార్, రాజీవ్, బాలు, గైనిక్ విజ్ఞ, ఈఎన్‌టీ పాల్గొన్నారు.

వై.రామవరం: మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంవద్ద గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 419 మందికి వైద్య పరీక్షలు చేశారు. చవిటిదిబ్బలు పీహెచ్‌సీ వైద్యాధికార్లు నరేంద్ర, దినేష్, పంచాయతీ కార్యదర్శి మధుసూధనరాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు వలాల విశ్వమ్మ, ముర్ల జోగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్ పల్లాల బాలురెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ కరణం కనకరాజు, తహసీల్దార్ సీహెచ్.శ్రీనివాసరావు, ఈవోపీఆర్‌డీ డి.శివకుమార్, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీరులు పాల్గొని సేవలు అందించారు. ప్రత్యేక వైద్యాధికారులు కంటితోపాటు అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. రోగులకు, సిబ్బందికి భోజన వసతి, రవాణా సౌకర్యాలు కల్పించారు. వైద్యాధికారి జీవన్ తదితరులు పాల్గొన్నారు.


జీనబాడులో పాల్గొన్న వైద్యుడు, ఎంపీపీ శెట్టి నీలవేణి తదితరులు


వనుగుమ్మలో మాట్లాడుతున్న ఎంపీపీ సీతమ్మ, చిత్రంలో వైస్ ఎంపీపీ భాగ్యవతి


కొమ్మికలో మాట్లాడుతున్న ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు, చిత్రంలో ఎంపీపీ రమేష్, నేతలు


చిన్నగెడ్డలో మాట్లాడుతున్న ఎంపీపీ అనూషా దేవి

క్లుప్తంగా

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ


పాఠశాలకు ప్రింటర్‌ను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

రాజవొమ్మంగి: మండల కేంద్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాల (1997–98) పూర్వ విద్యార్థులు గురువారం ప్రింటర్‌ను బహూకరించారు. పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రూ. 15వేల విలువైన ప్రింటర్‌ను స్కూల్‌కు అందజేశారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పూర్వ విద్యార్థులను అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాజవొమ్మంగి: మండలంలోని వాతంగి, లోదొడ్డి పంచాయతీల పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. ట్రీ కటింగ్, లైన్లు మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు సావ్వలో జగనన్న సురక్ష

దుంబ్రిగుడ: మండలంలోని సావ్వలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పంచాయతీ కార్యదర్శి వంతల సద్దు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ చట్టారి జానకమ్మ, నాయకులు హాజరు కానున్నట్టు పేర్కొన్నారు. స్థానికులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు సరస్వతి పూజ


కనకదుర్గమ్మ అమ్మవారు


అడ్డతీగల: అడ్డతీగలలోని సినిమాహాలు కాలనీలో వేంచేసిన కనకదుర్గమ్మ ఆలయం వద్ద దసరా మహోత్సవాలు సందర్భంగా శుక్రవారం సరస్వతి పూజ నిర్వహించనున్నట్టు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. పూజలో విద్యార్థులు పాల్గొవాలని కోరారు. పది సంవత్సరాల లోపు పిల్లలతో పెద్ద వారిని పంపించాలన్నారు. సరస్వతి పూజలో పాల్గొన్న చిన్నారులకు పూజ అనంతరం పెన్నులు, పుస్తకాలు అందజేయనున్నట్టు తెలిపారు.

అక్రమ కట్టడం నిలుపుదల


నోటీసులిస్తున్న అధికారులు

ముంచంగిపుట్టు: మండల పరిషత్ క్వార్టర్స్ సమీపంలో చేపడుతున్న అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలని యజమానికి రెవెన్యూ అధికారులు గురువారం నోటీసులు జారీ చేశారు. వెంటనే పనులు నిలుపుదల చేయాలని లేనిపక్షంలో ఎల్‌టీఆర్ కేసు కేసులు నమోదు చేయనున్నట్టు ఆర్‌ఐ రవికుమార్, వీఆర్వో రమేష్‌కుమార్ తెలిపారు. అక్రమ నిర్మాణాలు అరికట్టాలని గిరిజన సంఘ నేతలు కోరుతున్నారు.

తప్పుడు ఫిర్యాదులు తగవు


మాట్లాడుతున్న నారాయణ

రంపచోడవరం: రంపచోడవరం ఏజెన్సీలో వాల్మీకి తెగ లేదని ఐటీడీఏ పీవోకు ఆదివాసీ (గిరిజన) ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేయడం తగదని జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు గొర్లె చిన్న నారాయణ, యూత్ అధ్యక్షుడు దూడ స్మిత్, కార్యదర్శి అక్కపల్లి చిన్ని బాబు, వైస్ ఎంపీపీ లక్కొండ రవికుమార్ తదతరులు చెప్పారు. జిల్లా వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ తక్కువ జనాభా ఉన్న వాల్మీకి తెగ మీద తరచూ తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని, తెగవాసులు కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. ఫిర్యాదుచేసిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతులకు సూచనలు


పంటను పరిశీలిస్తున్న పాడేరు ఏడీఏ ప్రభాకర్, ఏవో పాత్రుడు

జి.మాడుగుల: మండలంలో సొలభం పంచాయతీలో పలు గ్రామాల్లో గిరిజన రైతులు పండిస్తున్న చిరుధాన్యాల పంటలను బుధవారం పాడేరు ఏడీఏ ప్రభాకర్‌రావు, ఏవో లకే పాత్రుడు పరిశీలించారు. ఏడీఏ మాట్లాడుతూ చిరు ధాన్యాల పంటలు అధిక దిగుబడులు వచ్చేలా తగిన జాగ్రత్తలు పాటించాలని, రసాయనాలు వాడకుండా ప్రకృతి సేద్యం ప్రయోజనాల వివరించారు. ప్రతీ రైతు రాగులు, సామలు, కొర్రలు విస్తీర్ణం పెంచి అధిక దిగుబడితో ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. పండించి వరి పంటను కూడా పరిశీలించి పంట బొట్టదశలో ఉంది కావున ప్రతీ రైతు సకాలంలో నీటిని అందించటం వలన అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. ఏవో లకే పాత్రుడు, సర్పంచ్ ఐసరం హనుమంతరావు, ఎంపీఈవో ప్రశాంత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి: సమయపాలన పాటించని కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో ఆయన గురువారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జనన, మరణ ధ్రువపత్రాలను వెంటనే పంపిణీ చేయాలని, మరుగుదొడ్లు లేని గృహాలను గుర్తించేందుకు వీలుగా సర్వే చేయాలని సూచించారు. సచివాలయ సిబ్బందితో పాటు కార్యదర్శులు కూడా అందుబాటులో ఉండాలన్నా. తనతో పాటు అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్పందనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

జోరందుకున్న పూడికతీత పనులు


అప్పలరాజుపేట వద్ద యంత్రాల సాయంతో పూడిక తీస్తున్న దృశ్యం

రాజవొమ్మంగి: మండలంలోని అప్పలరాజుపేట నుంచి దూసరపాము వరకు గల వట్టిగెడ్డ రిజర్వాయర్ పంట కాలువలో పేరుకొని పోయిన చెత్త, చెట్లను రైతులు స్వచ్ఛందంగా గురువారం యంత్రాల సాయంతో తొలగింపు పనులు చేయించారు. పంట కాలువ ద్వారా సాగునీరందక తమ గ్రామంలో వరి నాటిన పొలాలు బీటలు వారాయని రైతులు చెబుతున్నారు. సాగునీటి సమస్యను అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతో విరాళాలు వేసుకొని పూడికతీత చేపడుతున్నామన్నారు. కాలువ పూర్తిగా గండ్లు పడి, మరమ్మత్తులకు లోను కావడంతో ఆయట్టు శివారు గ్రామాలు దూసరపాము, తంటికొండ, వట్టిగెడ్డ సాగు భూములకు సాగునీరు అందడం లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో పశుగ్రాస విత్తనాలు

పాడేరు డివిజన్ పశువైద్యశాఖ ఉప సంచాలకుడు నరసింహులు


పశువైద్యశాలలో రికార్డులను తనిఖీ చేస్తున్న ఉప సంచాలకుడు నరసింహులు

మాడుగుల రూరల్: మాడుగుల ఏరియా పశువైద్యశాలను పాడేరు డివిజన్ ఉప సంచాలకుడు డాక్టర్ సిహెచ్. నరసింహులు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పశు వైద్యశాలల్లో రికార్డులను పరిశీలించారు. మాడుగుల, చీడికాడ మండలాల్లో పశువైద్యశాలలు, రైతు భరోసా కేంద్రాల పనితీరును మాడుగుల పశువైద్యశాఖ సహాయ సంచాలకుడు వి.చిట్టినాయుడును అడిగి తెలుసుకున్నారు. మండలంలో ప్రతి ఆర్బీకేలో కాకిజొన్న, అలసంద, పశుగ్రాస విత్తనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులుకు అందుబాటులో ఉంటూ సకాలంలో పశువులకు వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. కాకిజొన్న విత్తనాలు ఐదు కిలోలు రూ.460 కాగా, సబ్సిడీ రూ.345 పోను రూ.115 రైతు చెల్లించాలని, అలసంద విత్తనాలు మూడు కిలోలు రూ.295.50 పైసలు కాగా, సబ్సిడీ రూ.222 పోను రైతు రూ.74 చెల్లించాలన్నారు. లైవ్ స్టాక్ సహాయకురాలు సౌజన్య, డేటా ఆపరేటర్ దేముడు, ల్యాబ్ టెక్నీషియన్ కుమారి పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

హుకుంపేట: స్థానిక ఎంపిడీవో కార్యాలయం సమావేశపు మందిరంలో శుక్రవారం ఎంపీపీ కూడా రాజుబాబు అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో రోణంకి వెంకటరావు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.రు. సమావేశం ఉదయం 10:30 గంటలకు ప్రారంభం కానుందని, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు విధిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు.

నేడు వారపు సంత

దుంబ్రిగుడ: మండలంలోని అరకు సంతబయలు గ్రామంలో శుక్రవారం వారపు సంత జరుగుతుంది. ఈ వారపు సంతలో మారుమూల ప్రాంతాల నుంచి అటవీ, వ్యవసాయ ఉత్పత్తులను గిరిజన రైతులు తీసుకొచ్చి విక్రయిస్తారు. దసరా పండగ సమీపించడంతో మేకలు,నాటు కోళ్ల అధికంగా అమ్మకాలు జరుగుతాయి.

దుర్గమ్మకు ప్రత్యేక పూజలు


మహాచండి అవతారంలో దుర్గమ్మవారు

రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగి కనక దుర్గమ్మ గుడిలో అమ్మవారు గురువారం మహాచండి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దూసరపాములో శాకాంబరీగా అమ్మవారు దర్శనం ఇవ్వగా భక్తులు ఆలయానికి పోటెత్తారు. మండలంలోని మద్దిబందల, చికిలింత, కొమరాపురం, అమీనాబాద్‌కాలనీ తదతర లోతట్టు గ్రామాల్లో దుర్గమ్మ తల్లి ఆలయాల వద్ద జరిగిన కుంకుమార్చనలకు భక్తులు అశేషంగా హాజరయ్యారు. మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన శరన్నవరాత్రి ఉత్సవాలు ఐదవ రోజు ఘనంగా జరిగాయి.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన


పాతకోటలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ రాజుబాబు, నాయకులు


కవలపూలు గ్రామంలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ చిలకమ్మ

హుకుంపేట: మండలంలోని పాతకోట గ్రామం నుంచి శ్రీ బసవన్న ఆలయం వరకు మండల ప్రజాపరిషత్ నిధులు రూ.5లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ కూడా రాజుబాబు గురువార శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామలాభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులు మంజురు చేసిందన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు ప్రారంభించినట్టు తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఎం.విశ్వేశ్వరరావు, సర్పంచ్ పాటి లక్ష్మి, లక్ష్మయ్య, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో కె కోడాపల్లి పంచాయతీ కవలపూలు గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం సర్పంచ్ మాతే చిలకమ్మ ప్రారంభించారు. గ్రామంలోని ప్రజల వినతి మేరకు ప్రభుత్వం 200మీటర్లు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.8లక్షలు నిధులు మంజూరు చేసింది. దీంతోగ్రామానికి రోడ్డు సమస్య తీరిందని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. వైస్ సర్పంచ్ లింగమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉల్లి కామేశ్వరరావు, మాతే వెంకటరమణ , వార్డు సభ్యులు తిరుపతి, సింహచలం, కాంట్రాక్టర్ జి సోమినాయుడు తదితరలు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో కె కోడాపల్లి పంచాయతీ కవలపూలు గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం సర్పంచ్ మాతే చిలకమ్మ ప్రారంభించారు. గ్రామంలోని ప్రజల వినతి మేరకు ప్రభుత్వం 200మీటర్లు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.8లక్షలు నిధులు మంజూరు చేసింది. దీంతో కలవపూల గ్రామానికి రోడ్డు సమస్య తీరింది. గ్రామం గిరిజన ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ వంతాల లింగమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉల్లి కామేశ్వరరావు, మాతే వెంకటరమణ , వార్డు సభ్యులు తిరుపతి, సింహచలం, కాంట్రాక్టర్ జి సోమినాయుడు తదితరలు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి


గ్రామ సచివాలయ భవన పనులను పరిశీలిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు రామారావు

దుంబ్రిగుడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్రామ సచివాలయ వ్యవస్థలో కీలకమైన భవన నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీటీసీ బురిడి రామారావు అన్నారు. తూటంగి పంచాయతీ కేంద్రంలో నిర్మిస్తున్న గ్రామ సచివాలయ నిర్మాణ పనులను ఆయన గురువారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను వేగవంతం చేయాలని , పనుల్లో నాణ్యత, ప్రమాణాలు పాటించాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలు కూడా నిర్మాణ పనులు వేగవంతం చేసి అందుబాటులో తీసుకురావాలని ఆయన కోరారు.

జ్వరాలతో సతమతం


జ్వరాలతో బాధపడుతున్న గిరిజనుడు

హుకుంపేట: మండల కేంద్రంలోని డి.చింతలవీధిలో పలువురు జ్వరాలతో సతమతమవుతున్నారు. వారం రోజులుగా కొంతమంది త్వరం, తలనొప్పి, జ్వరం, జలుబుతో బాధపడుతూ మంచానికి పరిమితమైనట్టు పలువురు చెబుతున్నారు. గ్రామానికి చెందిన కామేశ్వరరావు, ధనుంజయ్, భరత్, నాగేంద్ర తదితరు జ్వరాలతో బాధుపడుతున్నట్టు స్థానికులు తెలిపారు. అధికారులు స్పందించి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, సేవలందించాలని వారు కోరుతున్నారు.

రేపటి నుంచి వాలీబాల్ టోర్నీ

వీఆర్ పురం: కొమరం భీమ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 21, 22 తేదీల్లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు సభ్యులు రమేష్, సతీష్, బొజ్జిలు తెలిపారు. విలీన మండల స్థాయిలో నిర్వహించనున్న టోర్నీలో ప్రథమ బహుమతి రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.15వేలు, తృతీయ బహుమతి రూ.10వేలు అందజేయనున్నట్టు పేర్కొన్నారు. ఎంట్రీ ఫీజు రూ.800 చెల్లించి, టీమ్ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రతీ టీమ్‌కు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9502711165, 8985796925, 7032333983 నంబర్లకు సంప్రదించాలని వారు కోరారు.

ఘనంగా అమ్మవారి మహోత్సవం

కశింకోట: కశింకోటలో గురువారం సాయంత్రం మరిడిమాంబ పుట్టుక మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గవరపేటలోని కనకమహాలక్ష్మి వీధి, కస్పావీధి ప్రాంతాల్లో వేర్వేరుగా ఉన్న అమ్మవారి ఆలయాల నుంచి పల్లకీలను ఇక్కడి పుట్ట వద్దకు తీసుకెళ్లి పూజలు జరిపారు. అనంతరం అమ్మవారిని పల్లకిలో నిలిపి గ్రామంలో ఊరేగించారు. కస్పావీధి పల్లకిని రిక్షాపై ఊరేగించగా, గవరపేట కనకమహాలక్ష్మి వీధి పల్లకిని భక్తులు మోస్తూ, డప్పులతో ఊరేగించారు. ఈ సందర్భంగా ప్రజలు అమ్మవారిని దర్శించుకుని, పూజలు చేశారు. అనంతరం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పుట్టుక ఉత్సవం జరిపారు. స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.


రిక్షాలో ఊరేగిస్తున్న అమ్మవారు